పత్రికాప్రకటన  కాకినాడ, డిశంబర్ 18, 2018.

భైరవపాలెంలో పెథాయ్ తుఫాను బాధితులకు పరామర్శ. నిత్యావసరాలు పంపిణీ.

- ఒక బాలుని చేతి ఆరోగ్య సేవలకై 3 లక్షల రూపాయల చెక్కు పంపిణీ.
- సాంకేతికతను ఉపయోగించి ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నాం.
- భైరవపాలెంలో గుడిసెలు స్థానే ప్రతీ కుటుంబానికి పక్కా ఇళ్ళ కై 200 ఇళ్ళ మంజూరు.

-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు.

పెథాయ్ తుఫాను ప్రభావానికి గురైన ఐ.పోలవరం మండలం భైరవపాలెం గ్రామాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సందర్శించి బాధితులను పరామర్శించారు. ఆయన అమరావతి నుండి హెలికాప్టర్ నేరుగా భైరవపాలెం చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులను పరామర్శించి, డ్వాక్రా సంఘాల మహిళలు, గర్భిణీ స్త్రీలతో సి.యం. మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ1996లో అనగా 22 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో తీవ్రమైన హరికేన్ తుఫాను వచ్చి, తీవ్ర ఆస్తి, ప్రణా నష్టం జరిగిందని, ఆ సంఘటనలో 1400 మంది పైగా చనిపోగా, ఒక్క భైరవపాలెం గ్రామంలోనే 99 మంది చనిపోయారని ఆయన గుర్తు చేశారు. తుఫాను వచ్చిన వెంటనే తాను ఈ గ్రామానికి నేరుగా హెలికాప్టర్‌లో వచ్చి రోడ్డు పైనే దిగానని, రాజమహేంద్రవరంలో వారం రోజుల పాటు మొత్త ం సచివాలయం అంతా మకాం వేసి సాధారణ పరిస్ధితులు నెలకొన్న తరువాతే హైదరాబాదు వెళ్ళడం జరిగిందని సియం గుర్తు చేశారు. గత మూడేళ్ళ క్రితం విశాఖ లో సంభవించినహూద్ హుద్ తుఫాను, ఇటీవల శ్రీకాకుళంలో సంభవించిన తిత్లీ తుఫాన్ సమయాల్లో వార ం రోజుల వంతున అక్కడే ఉండి సాధారణ పరిస్థితులు నెలకొనేలా అన్ని విధాలా చర్యలు తీసుకున్నామన్నారు. నేడు టెక్నాలజీ పెద్ద ఎత్తున అందుబాటలో రావడంతో దానిని సమర్ధవంతంగా ఉపయోగించుకుని శాస్త్రీయ విధానంలో తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయడంతో ఆస్తి, ప్రాణ నష్టాలను చాలా వరకు తగ్గుస్తున్నమని సియం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

పెథాయ్ తుఫాను సోమవారం మధ్యాహ్నం 2.15 గంటలకు భైరవపాలెం వద్ద తీరాన్ని దాటుతుందని ముందే చెప్పామని, ఆ ప్రకారం ఇక్కడ తీరాన్ని దాటిందని సియం చంద్రబాబు తెలిపారు. తుఫాను సమాచారం పై 9 లక్షల ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్, ఐవిఆర్ఎస్ విధానాల ద్వారా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడంతో చాలా వరకు నష్టాలను నివారించగలుగుతున్నామని అన్నారు. తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆదుకోవడం జరిగిందని, త్రాగునీరు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు జనరేటర్లు ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన వాటిని పునరుద్ధరించామన్నారు. భైరవపాలెంలో దెబ్బతిన్న ఇళ్ళన్నిటినీ మరమత్తు చేయడంతో పాటు పూరిళ్ళ స్థానే పక్కాఇళ్ళ నిర్మాణానికి 200 ఇళ్ళు మంజూరు చేస్తున్నామని, ఇంకా అవసరమైన వారందరికీ పక్కా ఇళ్ళు నిర్మిస్తామన్నారు.

తీర ప్రాంతంలో ఉండే మత్స్యకారులకు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు కృషిచేస్తాన్నారు. ఈ ప్రాంతం మత్స్యకారులకు జియస్‌పిసి అందించాల్సిన నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. కష్టాల్లో బాధితులను ఆదుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని, మీకోసం 24 పని చేసే ఏకైక ప్రభుత్వం మాదని ఆయన బాధితులకు భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించకపోయినా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అన్ని విధాలా ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. నేడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి జరిగేలా, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మరియు ఉపముఖ్యమంత్రి ఎన్.చినరాజప్ప మాట్లాడుతూ పెథాయ్ తుఫాను వలన పెద్దగా నష్టం జరగపోయినప్పటికీ బాధితులను భరోసా ఇచ్చేందుకు సియం ఇక్కడకు వచ్చారన్నారు. గతంలో బాలయోగి స్పీకర్‌గా ఉన్నప్పుడు కోనసీమ ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక సౌకర్యాల అభివృద్ధి జరిగిందని, ముఖ్యమంత్రి కూడా ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

కార్యక్రామానికి అధ్యక్షత వహించిన ముమ్మిడివరం ఎం.ఎల్.ఏ. దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ 1996లో తఫాను సంభవించిన వెంటనే బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నేరుగా ఇక్కడకు వచ్చారనిఅన్నారు. పెథాయ్ తుఫాను బాధితులను పరామర్శించేందుకు సాధారణ పరిస్థితులు వెంటనే నెలకొనేందుకు వీలుగా అధికారులకు ఆదేశాలిచ్చేందుకు సియం ఇక్కడకు వచ్చారన్నారు. ఈ గ్రామానికి రివిట్‌మెంట్ వాల్‌ను, రెండవ వంతెనను నిర్మించాలని సియంకు విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు సియం పునరావాస కేంద్రంలోని బాధితులను పరామర్శించి, డ్వాక్రా సంఘాల మహిళలతో మాట్లాడుతూ డ్వాక్రామహిళలకు 10 వేల రూపాయల పసువు కుంకుమ సహాయం వస్తోందా, వృద్ధులకు , వితంతు మహిళలకు పింఛన్లు వస్తున్నాయని ఆరా తీసారు. అనంతరం తుఫాన్ బాధితులకు 50 కిలోల బియ్యం, కేజి కందిపప్పు, కేజీ ఉల్లిపాయలు, కేజి బంగాళాదుంపలు, అర కేజి పంచదార, కేజీ పామాయి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, రాష్ట్ర గ్రామీణ గృహ నిర్మాణ శాఖామాత్యులు కాలవ శ్రీనివాసులు, అమలాపురం ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా ఎస్‌పి విశాల్‌గున్ని, జేసి ఎ.మల్లిఖార్జున, సివిల్ సప్లయిస్ కార్పొరేషవ్ ఎండి సూర్యకుమారి, గృహనిర్మాణ సంస్థ అధ్యక్షులు నామన రాంబాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ బాబ్జి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )